# గులాబీ శ్రేణుల్లో జోష్

- సీఎం సభకు భారీగా తరలొచ్చిన జనం



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి చిత్రపటాన్ని ప్రదర్శిస్తున్న యువకుడు

నారాయణపేట, నవంబర్ 6: పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జనం పెద్ద ఎత్తున తరలిరా వడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ వచ్చింది. మధ్యాహ్నం 2గంటలకు సభ జరగాల్సి ఉండగా సీఎం హెలికాప్టర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చినా జనం ఎంతో ఓపికతో ఉండి సీఎం కేసీఆర్ ప్రసంగం ముగిసే వరకు ఉన్నారు. నారాయణపేటకు సంబంధించిన పలు డిమాండ్లను ఎమ్మెల్యే ప్రస్తావించగా సీఎం కేసీఆర్ సాను కూలంగా స్పందించడంతో ప్రజల్లో ఎమ్మెల్యే పనితీరుపై నమ్మ కం కలిగినట్లయింది. సీఎం కేసీఆర్ ఓటు ఒక వజ్రాయుధం అని అలాంటి ఓటును వృధా చేసుకోవద్దని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఎలాంటి నష్టం జరుగుతుందో, అలాగే కాంగ్రెస్ పార్టీతో తెలంగాణ ఎంత నష్టపోయిందో, గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఎంత అభివృద్ధి చెం దిందో పూసగుచ్చినట్లు చెప్పి ప్రజలను ఆకట్టుకున్నారు. పేట నియోజకవర్గంలో 139 గ్రామాలు, పట్టణంలోని 24 వార్డుల నుండి జనం వేల సంఖ్యలో తరలి వచ్చి సభను సక్సెస్ చేయ డంతో గులాబీ శ్రేణుల్లో అప్పుడే విజయోత్సవ సంబురాలు మొదలయ్యాయి. సమావేశం ఆయ్యే సరికి రాత్రి కావడంతో సీఎం కేసీఆర్ బస్సులో తిరుగు ప్రయాణమయ్యారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంమోహన్, మాజీ స్పీకర్ మధుసూదనచారి తదితరులు సీఎం వెంట ఉన్నారు.

**తండోప తండాలుగా..**

ప్రజా ఆశీర్వాదసభకు పేట నియోజకవర్గంలోని 139 గ్రామాలు, 24 వార్డుల నుంచి గులాబి దండు తండోప తండాలుగా తరలివచ్చారు. ప్రజా ఆశీర్వాదసభ విజయవం తం చేయడానికి రెండు రోజుల నుంచి గ్రామ, మండల స్థాయి నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. అంతే కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, తమకు సంక్షే మ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చూసేందుకు జనం స్వచ్ఛందంగా తరలివచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ ఉందని తెలుసుకొని గ్రామాల నుండి ఉదయమే ప్రత్యేక వాహనాల్లో నారాయణపేటకు బయలుదేరారు. సభ 4 గంటలు ఆలస్యమైనా ఎంతో ఓపికతో వేచి ఉండి ఎమ్మెల్యే, సీఎం కేసీఆర్ ప్రసంగం పూర్తి అయ్యేవరకు ఓపికతో ఉన్నారు. పేటలోని నాలుగు వైపుల రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. సభ ముగిసిన అనంతరం పెద్ద సంఖ్యలో వాహ నాలు వెళ్తుడటంతో 2 గంటలపాటు ట్రాఫిక్‌జామయ్యింది.


సీఎం కేసీఆర్ ప్రసంగం వింటున్న ప్రజలు


సభలో బీఆర్ఎస్ జెండాతో మహిళలు

# ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నాయకులు


సీఎం సభకు జాజాపూర్ నుంచి ర్యాలీగా వెళ్తున్న నాయకులు

నారాయణపేటరూరల్, నవంబర్ 6: పేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోమవారం జరిగిన సీఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పేట మండలంలోని జాజాపూర్, సింగారం, కొల్లంపల్లి, అప్పక్‌పల్లి, చిన్న జట్రం, లక్ష్మీపూర్, అంత్వార్, బొమ్మన్‌పాడ్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. అప్పక్‌పల్లిలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి సభకు తరలివెళ్లారు. జాజాపూర్‌లో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు కోట్ల జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సింగారంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, కొల్లంపల్లిలో సర్పంచ్ సాయిరెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్ ఆధ్వర్యంలో అంత్వార్‌లో సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో, శేర్నపల్లిలో జెడ్పీటీసీ అంజలి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

**మరికల్ మండలంలో..**

మరికల్, నవంబర్ 6: నారాయణ పేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు మరికల్ మండలం గులాబీ దండు కదిలివెళ్లింది. జెడ్పీవైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, సర్పంచ్ కస్పే గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పత్యేక వాహనాల్లో నారాయణ పేటకు తరలివెళ్లారు.

**కోయిలకొండ ..**

కోయిలకొండ, నవంబర్ 6: మండలంలోని వివిధ గ్రామాల నుంచి నారాయణపేటలో నిర్వహించిన సీఎ కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్ళారు. గ్రామాల నుంచి రైతులు, మహిళలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు.


మరికల్ నుంచి వెళ్తున్న నాయకులు


కోయిలకొండ మండలం నుంచి..

## తొలిమెట్టుపై ప్రత్యేక శిక్షణ

పాలమూరు, నవంబర్ 6: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తొలిమెట్టుపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.ప్రవీణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందని, అలాగే వలంటీర్స్ డిగ్రీ చదువుతూ సామాజిక సేవలో పాల్గొనడం వల్ల వారిలో కూడా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో వెనుకబడిన విద్యార్థుత్తో సృజనాత్మకతను పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమమే తొలిమెట్టు కార్యక్రమం అని తెలిపారు. కార్యక్రమంలో న్యాక్ కో ఆర్డినేటర్ డా.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ అధికారులు రాఘవేంద్రరెడ్డి, స్వరూప, నాగరాజు, ఖాదర్‌అలీ, వీణా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

కోస్గి, నవంబర్ 6 : మండలంలోని నాచారం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు , ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నియోజకవగర్గంలో చేపట్టిన అభివృద్ధి గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి పట్నం నరేందర్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## రూ.3.46 కోట్ల నగదు సీజ్

- కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్, నవంబర్ 6 : శాసన సభ ఎన్నికల్లో భాగంగా రూ.50వేల కంటే అధికంగా తీసుకువెళ్ళుతున్న వారి నుంచి ఇప్పటి వరకు రూ.3 కోట్ల 46లక్షల 1065లను సీజ్ చేసినట్లు కలెక్టర్ జి. రవినాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. డబ్బులతోపాటు రూ.70లక్షల విలువ గల ఆభరణాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 112 నగదు కేసులు ఉండగా, 5 ఆభరణాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని తెలిపారు. సీజ్ చేసిన నగదులో ఇప్పటి వరకు 110 నగదు కేసులకు సరైన ఆదారాలు, రుజువులు సమర్పించినందున రూ. 3 కోట్ల16లక్షల 898 విడుదల చేశామన్నారు. ఆభరణాలకు సంబంధించి నాలుగు కేసుల్లో రూ.16,80,260 విలువైన ఆభరణాలను విడిచిపెట్టినట్లు పేర్కొన్నారు. మిగితా డబ్బులకు రుజువులు చూపించిన వెంటనే విడుదల చేస్తామని పేర్కొన్నారు.

## క్రషర్ పరిశ్రమ విస్తరణకు అనుకూలమే

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

బాలానగర్, నవంబర్ 6 : క్రషర్ పరిశ్రమ విస్తరణకు అనుకూలమేనని అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలో బోడగుట్టతండా శివారులోని బీఎస్‌సీపీఎల్ క్రషర్ పరిశ్రమపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆప్పాజిపల్లి మాజీ ఎంపీటీసీ బాలు నాయక్ మాట్లాడుతూ పరిశ్రమ విస్తరణానికి ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పర్యావరణం కోసం మొక్కలను విరివిగా పెంచాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమతో తమ గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. తమ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న క్రషర్ మిషన్‌తో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. క్రషర్ పరిశ్రమ వ్యక్తులు ఓవర్ లోడ్‌తో వాహనాలను బయటకు పంపుతుండటంతో వేసిన రోడ్లు, కొద్ది రోజులకే గుంతలమయంగా తయారుతున్నాయని, ఓవర్ లోడ్ వాహనాలను అనుమతించరాదని అన్నారు. గ్రామాలాభివృద్ధికి మరింత తోడ్పాటుగా నిలవాలని కోరారు. సమీప వ్యవసాయ భూముల రైతులకు అందరికీ నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే ఏఎంసీ మాజీ డైరెక్టర్ శివానందరెడ్డి మాట్లాడుతూ.. క్రషర్‌లో బ్లాస్టింగ్ చేసే సమయంలో సైరన్‌ను మోగించాలని, లోకల్ వ్యక్తులకు పరిశ్రమలో ఉపాధి కల్పించాలన్నారు. పరిసర పరిశ్రమల నుంచి ఒవర్ లోడ్ తో వాహనాలతో రోడ్డు గుంతలమయంగా తయారైందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ స్పందిస్తూ గ్రామాలాభివృద్ధికి సహకరిస్తున్న బీఎస్‌సీపీఎల్ క్రషర్ పరిశ్రమ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.